క్లుప్తంగా

గంగపుత్రులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు చేస్తాం



భవనాన్ని ప్రారంభిస్తున్న మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): గంగపుత్రుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, సొంత స్థలం ఉండి, అర్హులైన గంగపుత్రులకు డబుల్‌బెడ్రూం ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ముట్రాజ్‌పల్లిలో నూతనంగా నిర్మించిన గంగపుత్ర భవనాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ రాజునాయక్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ సంజీవ్, మండలాధ్యక్షుడు రామాగౌడ్, ఉప సర్పంచ్ వెంకటేశం, గ్రామ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నర్సింలు, నాయకులు అమర్‌సింగ్, ఎల్లం, శ్యాంసుందర్‌రావ్, కిషోర్‌గౌడ్, అంజాగౌడ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



అంతారంలో అమ్మవారిని దర్శించుకుంటున్న మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంతారం గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ జాతరలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్ అశోక్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, నాయకులు శ్రీధర్‌గుప్తా, రాజునాయక్, నర్సింహచారి, ప్రకాశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శంకర్

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఎంపీఓకు అదనపు బాధ్యతలు చేపట్టారు. జెడ్పీ సీఈఓ శైలేష్ ఆదేశాల మేరకు శంకర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మాట్లాడుతూ.. శుక్రవారం అల్లాదుర్గం ఎంపీపీ కార్యాలయంలో అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ పురస్కారాలను అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని ఆయన కోరారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం



క్రీడా సామగ్రి అందిస్తున్న శ్రీనివాస్

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన క్రీడాకారులకు గ్రామానికి చెందిన శ్రీనివాస్ క్రీడా పరికరాలు అందజేశారు. వాలీబాల్‌తో పాటు పలు క్రీడల్లో ఉత్సాహం చూపుతున్న వారికి గురువారం క్రీడా పరికరాలు అందజేశారు. యువకులు వారికి నచ్చిన ఆటల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, ఆనంద్, రాజు, కొత్త నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి కాపాడాలి

నర్సాపూర్: మెయిన్ రోడ్డు నుంచి కాలనీకి వెళ్లే రహదారిని కొందరు ఆక్రమించారని ఆక్రమణల నుంచి రహదారిని కాపాడాలని పట్టణానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌గౌడ్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌కు అందచేసిన వినతిపత్రంలో కోరారు. పట్టణంలోని చౌరస్తా సమీపంలో సంగారెడ్డి రోడ్డు నుంచి కాలనీకి వెళ్లేందుకు పది ఫీట్ల రహదారి ఉండగా దానిని కొందరు ఆక్రమించారని వారు వివరించారు. రోడ్డును ఆక్రమించడంతో పాటు షెడ్డు నిర్మించడంతో తమ ప్లాట్లలోకి వెళ్ల లేకపోతున్నామని, తమతో పాటు చాలా మందికి ఓపెన్ ప్లాట్లు ఉన్నాయని వారు వివరిస్తూ రహదారిని కాపాడాలని కమిషనర్‌ను కోరారు. కాగా కమిషనర్ వెంకట్‌గోపాల్ స్పందిస్తూ తమ సిబ్బందితో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

315 మంది గైర్హాజరు

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో గురువారం ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు సెట్-ఏ(మ్యాథ్స్-1, జువాలజీ-1, హిస్టరీ-1) పరీక్ష జరిగింది. కాగా సెట్-ఏ పరీక్షల్లో మొత్తం 315మంది గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల కమిటీ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. జనరల్‌లో 4885 మందిగానూ 4614 మంది హాజరు కాగా 271మంది హాజరు కాలేదు. అలాగే ఒకేషనల్ పరీక్షలో 686మంది విద్యార్థులకు గానూ 642 మంది హాజరు కాగా 44మంది గైర్హాజరయ్యారు.

పోషకాహారంపై మహిళలకు అవగాహన



టేక్మాల్(మెదక్):తంప్లూర్‌లో అవగాహన కల్పిస్తున్న భారతి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ డీపీఎం జాన్ కెన్నడి

చిన్నశంకరంపేట(మెదక్): మహిళలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని డీఆర్‌డీఏ డీపీఎం జాన్ కెన్నడి అన్నారు. గురువారం మండల కేంద్రం చిన్నశంకరంపేటలో మహిళా సమైక్య సభ్యులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరు ధన్యాలతో ఆరోగ్యానికి శక్తికి అందించే పోషక విలువలపై వివరించారు. రోజు తీసుకునే ఆహారంలో చిరు ధన్యాలతో పాటు ఆకు కూరలు తీసుకోవడంతో ఆరోగ్యకరమైన ఆహారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైల, ఏపీఎం లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్స్ మాధవి, వీవోలు స్వప్న, చైతన్య పాల్గొన్నారు.

సమయానికి ఆహారం తీసుకోవాలి

టేక్మాల్(మెదక్): ప్రతీ ఒక్కరికి పోషకాహారంపై అవగాహన కల్గి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి తెలిపారు. పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తంప్లూర్ గ్రామంలో గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమయానికి పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సంగయ్య, కార్యదర్శి పోచయ్య, ఏఎన్‌ఎం, ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



పెద్దశంకరంపేటలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో బీజేపీ కార్యకర్తలు గురువారం షహీద్ దివాస్‌ను నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఏటా షహీద్ దివాస్ జరుపుకుంటారు. ఈ సందర్భంగా ముగ్గురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు కార్తీక్, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వీవోఏల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్ తదితరులు పేటలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చేనేత సహకారం సంస్థ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, అశోక్, శంకర్, సాయిలు, శంకర్, అనిల్ పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: భగత్‌సింగ్ వర్ధంతిని గురువారం మెదక్‌లో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆశరాజు, దినకర్ పాల్గొని మాట్లాడారు. భగత్‌సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపయ్య, నాయకులు నందు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

'అవంచలో కమ్యూనిటీ కాంటాక్ట్'

నర్సాపూర్‌రూరల్: మండలంలోని అవంచ గ్రామంలో గురువారం తెల్లవారు జామున నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్, ఎస్‌ఐ శివ కుమార్‌ల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపుగా 100 ఇల్లు, 60 వాహనాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత గురించి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అప్పటికప్పుడే రూ.1,17,000 జమ చేశారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



నగదు అందిస్తున్న జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన సయ్యద్‌సలీం, చాకలి సాయిలు, కమ్మరి సుధాకర్‌లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి, చికిత్స కోసం రూ. 5 వేల చొప్పున ఆస్పత్రి ఖర్చులు, మందుల కోసం నగదు అందజేశారు. మెరుగైన వైద్యం కోసం మరింతగా సాయం చేస్తానని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పోచగౌడ్, నాగరాజు, అశోక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కొడిపల్లి ఆర్‌ఐగా శ్రీహరి

కౌడిపల్లి(నర్సాపూర్): మండల తహసీల్దార్ కార్యాలయం ఆర్‌ఐ (గిర్దావర్)గా శ్రీహరి నియామకమయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీనివాస్ కొల్చారం మండలానికి బదిలీ కాగా శ్రీహరి ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు.

చలో ఢిల్లీ కరపత్రం విడుదల



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): ఎస్సీ ఉప కులాల వర్గీకరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌లో ఆమోదింప చేయాలంటూ ఈనెల 30, 31తేదీల్లో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కరపత్రాన్ని గురువారం మండలంలోని సంగాయిపేటలో మండల టీఎంఆర్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్సీలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య, మండల అధ్యక్షుడు గంగారాములు, ఏసు, రాజయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలం రూ.96 వేలు

మెదక్ రూరల్: హవేళిఘనాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సవిత శ్రీకాంత్ అధ్యక్షతన, ఎంపీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 2023 - 24 సంవత్సరానికి గాను గురువారం తైబజార్ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఐదుగురు పోటీ పడగా భవానీగారి లక్ష్మణ్ గౌడ్ రూ. 96 వేలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్‌గౌడ్, కార్యదర్శి వెంకటేశం పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

చేగుంట(తూప్రాన్): దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు జన్మదినం పురస్కరించుకొని బీజేపీ మండలాధ్యక్షుడు చింతల భూపాల్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు భూపాల్, గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్‌కృష్ణ, మాజీ సర్పంచ్ రఘువీరరావు, విశ్రాంత లెక్చరర్, నాయకులు ఉన్నారు.

రోడ్డు కోసం గిరిజనుల ఆందోళన



ఆందోళన చేస్తున్న గిరిజనులు

శివ్వంపేట(నర్సాపూర్): తండాకు రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు ఆందోళన చేశారు. మండల పరిధిలోని బొజ్యా పంచాయతీ హరిదాస్ తండాకు రోడ్డు వసతి లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆరోపిస్తూ తండా వాసులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హరిదాస్ తండాకు సరైన రోడ్డు లేకపోవడంతో వాహనాలు రావడం లేదని వాపోయారు. ఏదైన ప్రమాదం జరిగినా.. గర్భిణులను ఆస్పత్రికి తీసుకెళ్లాలన్నా అంబులెన్స్ రాని దుస్థితి నెలకొందని ఆరోపించారు. అధ్వానంగా ఉన్న రోడ్డు గురించి పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని అన్నారు. వాహనాలు రాకపోవడంతో నడుచుకుంటూ వెళ్తున్నామని అన్నారు. తండాకు రోడ్డు వేసేంత వరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని గిరిజనులు అన్నారు.

ఘనంగా గ్రామదేవతల ఉత్సవాలు



రంగంపేటలో బోనాల ఊరేగింపు



కౌడిపల్లి(నర్సాపూర్): బండ్ల ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న గిరిజనులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మనంతయపల్లి తండాలో గ్రామదేవతల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీఆంజనేయస్వామి ఆలయం, మైసమ్మదేవి, పోచమ్మదేవి ఆలయాల్లో ఉగాది సందర్భంగా రెండోరోజు పాచిపండ్ల ఊరేగింపు నిర్వహించారు. బండ్ల ఊరేగింపులో తండావాసుల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ జీవులు నాయక్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సార రామాగౌడ్, మోహన్‌నాయక్, అమర్‌సింగ్, అంబర్‌సింగ్ తండావాసులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): ఉగాది ఉత్సవాలు కొల్చారం మండల వ్యాప్తంగా కొనసాగుతూ వస్తున్నాయి. గురువారం మండలంలోని రంగంపేటలో నల్ల పోచమ్మ దేవాలయ భజన మండలి ఆధ్వర్యంలో బోనాలను ఊరేగించి గ్రామ దేవతలకు భక్తులు సమర్పించి, మొక్కులను చెల్లించుకున్నారు. వెంకటాపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి రథోత్సవం నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ **సొసైటీ చైర్మన్‌గా రాంచంద్రారెడ్డి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని ఏకైక పీఏసీఎస్ సోమక్కపేట్ చైర్మన్‌గా కొండారెడ్డి గారి రాంచంద్రారెడ్డి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఏసీఎస్ చైర్మన్‌గా ఉన్న ధర్మారెడ్డి మూడునెలల పాటు విదేశాలకు వెళ్తున్నారని, వైస్ చైర్మన్‌గా ఉన్న తనకు మూడు నెలల పాటు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారన్నారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న రాంచంద్రారెడ్డిని సొసైటీ డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, సుభాష్, విఠల్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది పోచయ్య, దత్తు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు మండల సర్వసభ్య సమావేశం**

తూప్రాన్: మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలంలోని సమావేశంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అరుంధతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులు, సమస్యలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**



కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లి పంచాయతీ సింగమ్రతితండాకు చెందిన శివరాం నాయక్ రూ. 2లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ ప్రవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని రామాయిపల్లికి చెందిన శంకర్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆ కుటుంబసభ్యులు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును గురువారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సర్పంచ్ నారాయణకు అందజేశారు.

◆ **డిగ్రీ కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవం**

మెదక్ కలెక్టరేట్: మెదక్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వృక్షశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి సంరక్షణపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.దినకర్, మురళీ వర్ధెల్లి, రాజు, వేణుగోపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

◆ **చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి**

నర్సాపూర్: తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్ట తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యునైటెడ్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సురేష్, శ్రీనివాస్, రాములు కోరారు. తమ సమస్యల సాధనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధం ఎదుట ధర్నా చేపట్టామని చెప్పారు. ధర్నాకు నర్సాపూర్ డివిజన్‌లోని ఉద్యోగులు తరలి రావాలని వారు కోరారు.

వైభవంగా రేణుకాఎల్లమ్మకు బోనాలు



చిన్నశంకరంపేట(మెదక్): శేరిపల్లిలో బోనాలతో మహిళలు



అజ్జమర్రిలో ..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శేరిపల్లి గ్రామంలో రేణుకాఎల్లమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. గురువారం రేణుకామాత కల్యాణం నిర్వహించారు. అనంతరం మహిళలు ఓడిబియ్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఖాజాపూర్ గ్రామంలో దుర్గమాతకు ఎడ్లబండ్లను ఊరేగించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామ శివారులోని ఎర్ర పోచమ్మ తల్లికి గురువారం గ్రామస్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో శివసత్తుల శిగాలు, డప్పుచప్పుళ్లు, మహిళల పునకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఘనంగా ఆలయ ఉత్సవాలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని తుక్కాపూర్ గ్రామంలోని మంజీరా తీరంలో కొలువైన రేణుకా ఎల్లమ్మ ఆలయ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటిరోజు అమ్మవారి ఆలయ ఆవరణలో పందిరి, అమ్మవారికి మంజీరా జలాలతో అభిషేకం పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం అమ్మవారి కల్యాణోత్సవం, అన్నదానం, శనివారం బోనాల ఊరేగింపు ఉంటుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

సంఘటితమైతేనే సమస్యలకు పరిష్కారం

మెదక్ మున్సిపాలిటీ: గౌడ కులస్తులంతా సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని రేణుక మాత ఆలయంలో గౌడ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ లింగంగౌడ్, సంజయ్‌గౌడ్ హాజరై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మెదక్ జిల్లా అధ్యక్షుడిగా అశోక్‌గౌడ్ (నర్సపూర్), ఉపాధ్యక్షులుగా కృష్ణ గౌడ్ (మెదక్), వెంకట్‌గౌడ్(తూప్రాన్), రమణగౌడ్ (శివ్వంపేట), మల్లేష్‌గౌడ్ (నార్సింగి)ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా పలువురిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ,ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ సురేందర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు ఆర్శేళ జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సమ్మేళనం



సమావేశంలో నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకుల సమ్మేళనాన్ని గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులకు అవగాహన కల్పించారు. అధిష్ఠానం పిలుపు మేరకు మండల స్థాయి, గ్రామస్థాయిలో కార్యకర్తలను అనుసంధానం చేయడానికి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మనోహరాబాద్‌లో ఏప్రిల్ 1న, 4న తూప్రాన్, 5న తూప్రాన్ మున్సిపల్‌లో మండల నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మనోహరాబాద్, తూప్రాన్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు పురం మహేశ్, బాబుల్‌రెడ్డి, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పంచాయతీలకు అవార్డుల అందజేత



మనోహరాబాద్(తూప్రాన్): అవార్డులు పొందిన సర్పంచ్, కార్యదర్శులతో అధికారులు

కౌడిపల్లి(నర్సాపూర్): దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కారాలకు 13 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. కౌడిపల్లి మండలంలోని రాయిలాపూర్ గ్రామానికి 5, వెల్మకన్న గ్రామానికి 4 అవార్డులు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. పేదరిక నిర్మూలన, ప్రజా ఆరోగ్యం, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్, రక్షిత మంచినీరు, క్లీన్ అండ్ గ్రీన్, మౌళిక వసతులు, సాంఘీక సంక్షేమం, మహిళా సంక్షేమం తదితర అంశాల వారీగా కౌడిపల్లి మండలంలోని 13గ్రామ పంచాయతీలకు 27 అవార్డులు వచ్చినట్లు తెలిపారు. రాయిలాపూర్ 5, వెల్మకన్న4, పీర్యతండా 3, కూకుట్లపల్లి, మనంతయపల్లితండా, తిమ్మాపూర్, శేరితండా, కంచన్‌పల్లి గ్రామాలకు 2, మర్రిచెట్టుతండా, భుజిరంపేట, ముట్రాజ్‌పల్లి, నాగ్సాన్‌పల్లి గ్రామాలకు 1 అవార్డు వచ్చినట్లు తెలిపారు.

మనోహరాబాద్(తూప్రాన్): నేషనల్ పంచాయతీ అవార్డు పొందిన సర్పంచ్, అధికారులకు ఎంపీపీ నవనీత అవార్డులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా 13 గ్రామ పంచాయతీలకు వివిధ భాగాల్లో అవార్డులు వచ్చినట్లు తెలిపారు. పావర్టీ ఫ్రీ, హెల్తీ పంచాయతీ, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ, వాటర్ సఫిషియంట్ విభాగం, క్లీన్ అండ్ గ్రీన్, సెల్ఫ్ సఫిషీయంట్, సోషల్ సెక్యూరిటీ, పంచాయతీ విభాగం విమెన్ ఫ్రెండ్లీ విభాగాలకు వేరుగా 13 గ్రామ పంచాయతీల సర్పంచ్, కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్‌పీ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గురుద్వార్‌లో పూజలు



పూజలు చేస్తున్న మెదక్ ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ రీటా లాల్‌చంద్

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్ తండాలో ఉన్న శ్రీ గురు హరిరాయ్ సాహెబ్ మందిరంలో గురువారం మెదక్ ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ రీటా లాల్‌చంద్ పూజలు నిర్వహించారు. తండా వాసి, కామారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్‌సింగ్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ భూలక్ష్మి, గురుద్వార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నర్సాపూర్: పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట: పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన నిరసన దీక్షకు వెళ్లకుండా స్థానిక పోలీసులు గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్లు లీకైనందుకు నిరసనగా రేవంత్‌రెడ్డి చేపట్టిన దీక్షకు వెళ్లకుండా తమను అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్, మల్లేశ్, ఆంజనేయులుగౌడ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, నర్సింగ్‌రావు, అశోక్, అజ్మత్, ఉదయ్‌కుమార్, శ్రీశైలంయాదవ్, మల్లేశ్‌యాదవ్, తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్న వారిలో పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి వెంకటి, ఉపాధ్యక్షుడు శివ, బీసీ సెల్ పట్టణాధ్యక్షుడు చింతల స్వామి, డీసీసీ జిల్లా కార్యదర్శి బైరం కుమార్, ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు బాబు, సీనియర్ నాయకులు రొయ్యల పోచయ్య, చాకలి వెంకటి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మధుగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సతీశ్, ఎర్రం సత్యం, తదితరులున్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో నార్సింగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్, సంకాపూర్ ఉపసర్పంచ్ కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌గౌడ్, నార్సింగి మండల యూత్ అధ్యక్షుడు స్వామి, నాయకులు యాదగిరి యాదవ్, ఆకుల శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, సుధాకర్, ఎల్లం ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మండల కాంగ్రెస్ నాయకులు సాహెబ్‌పాషా, రాములు, నర్సింలు తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోతరాజ్ రమణ, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్, రాజ్‌కుమార్‌గౌడ్, వెంకట్‌గౌడ్ ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో మండల అధ్యక్షుడు లింగం గౌడ్, మారుతి, నసీరుద్దీన్, ఆకుల బాలయ్య, వినోద్, నరేందర్, మ్యాదరి రాజు, మెట్టు వెంకటేష్, రాజిరెడ్డి, కాకి రాజయ్య, రమావత్ రాజు, భూమా గౌడ్, రాజు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై టీపీపీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్‌కు బయలుదేరిన మండల కాంగ్రెస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఖలీమ్, వార్డు సభ్యులు ఆకుల శ్రీధర్ ఉన్నారు.